THE ANDHRA PATRIKA-MADRAS.

పిద్దముగ నున్నవి! పిద్దముగ నున్నవి!
టామ్ సాయర్
(మార్క్-ట్వెన్) వెల 2-0-0
అనువాదం : నండూరి రామమోహనరావు.
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

318274

శ్రీమద్భగవద్గీత
వ్యాఖ్యానకర్త:
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవ ముద్రణము.
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 113 FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO. బుధవారం 23-7-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

రాష్ట్రప్రభుత్వ పారిశ్రామిక విధానానికి శాసనసభ ఆమోదం

ఆంధ్రప్రాంతానికి అన్యాయం జరగడం లేదని మంత్రి సమాధానం

చేనేతకు నూలు కేటాయింపుపై ఢిల్లీతో సంప్రదిస్తున్నట్లు ప్రకటన

మద్రాసు, జూలై, 22 రాష్ట్రప్రభుత్వ పరిశ్రమల విధానాన్ని అసెంబ్లీ నేడు ఆమోదించింది. సి. వి. కె. రావుగారి కోత తీర్మానాన్ని ఓటుకు పెట్టగా వీగిపోయింది. పరిశ్రమల వద్దకు సభాంగీకారం లభ్యమైంది. విమర్శలకు సమాధానం ఇస్తూ పరిశ్రమల స్థాపనవిషయంలో ఆంధ్ర ప్రాంతానికి అన్యాయం జరగడం లేదన్నారు.

పరిశ్రమలమంత్రి డా॥ యం. కృష్ణారావుగారు చర్చకు సమాధానం ఇస్తూ ఇల్లా అన్నారు: ప్రభుత్వం ఫ్యాక్టరీలు నెల్లివారివారికూడా చాల శ్రద్ధ వహించింది. అది ప్రస్తుతపు ఫాక్టరీలు, కంపెనీల సంఖ్యను గమనిస్తే తెలుస్తుంది. పరిశ్రమల అభివృద్ధి చాలవరకు ప్రవేటు పెట్టుబడిమీద ఆధారపడి వుంటుంది. ప్రభుత్వం స్వయంగా పరిశ్రమలను ప్రారంభించటం అనేది సులభసాధ్యంకాదు. దేశంలో విదేశ పెట్టుబడి, సహాయంగూర్చి విమర్శించారు. దానికి నెహ్రూగారు ఇచ్చిన సమాధానంకంటె మేము ఎక్కువగ చెప్పలేము. పరిశ్రమల అభివృద్ధికి విదేశ సహాయం అవసరం.

శ్రీ విశ్వనాథం: విదేశ పెట్టుబడి సంబంధి యాజమాన్యమా కావలసింది విదేశ పెట్టుబడి స్వంతియాజమాన్యమా కావలసింది.

మంత్రి: ప్రతిసభ్యుడు ఏదో ఒక ఫాక్టరీ విశ్వాసమును సూచించారు అన్నంటికి ప్రధానం డబ్బు. డబ్బు వుంటే వారి సూచనలన్నీ అమలు జరుపుతగినవే గాని మనం అమలు జరిపే స్థితిలో లేము. పారిశ్రామికులు స్కూలుకు వస్తే పరిస్థితులలో బాగా పని చేశాయని చెప్పగలను. ప్రభుత్వం పారిశ్రామిక స్కూళ్ళలో పాఠ్యాలను ఎక్కువ చేయాలని ఆలోచిస్తున్నది.

ఆంధ్ర జాతీయ కళాశాల టెక్నికల్ స్కూలు సరిగా నిర్వహించ బడలేదు. అది ప్రవేటు స్కూలు. అక్కడి విద్యార్థులు చదువుకొని స్రాగించుటకు వీలు కల్పించబడింది.

చేనేతగూర్చి ఇద్దరు ప్రతినిధులు అనేక మాటలు చేశారు. దానిని మంత్రిగారు పరిశీలించక తప్పదు కాని రాష్ట్రప్రభుత్వంపై ఎక్కువగా నిందవేస్తున్నారు. నూలుధరల పెరుగుదలకు ప్రభుత్వం కేంద్రమునకు అర్థిస్తగ తెలుపగలదు. టి. టి. కృష్ణమాచారి సహాయంతో నూలు చిక్కులకు చాలవరకు అధిగమించ గలమని ఆశిస్తున్నాను. నూలు పంపిణీలో కంపెనీలు పిల్లల కోటాలను తగ్గించాలన్నారు ఇది కేంద్రమునకు సంబంధించింది.

ప్రతి ధరలకు అనుగుణంగ నూలు ధరలను నిర్ణయించాలని కేంద్రమును కోరాము. శ్రీ రామమూర్తిగారు సూచించిన సొసైటీగూర్చి ప్రభుత్వ స్థాయిలో కృషిచేస్తగిన విషయం. చేనేతి నిల్వ వస్త్రములను ప్రభుత్వం కొని విడుదల మార్గాలను అన్వేషించాలని అన్నారు. ఇది పెద్ద ఖర్చుతో కూడిన విషయం.

చేనేతకు కొన్ని రకముల నూలును రిజర్వుచేసే విషయమై ప్రభుత్వం కేంద్రముతో సంప్రదిస్తున్నది. ఈ సూచనను అంగీకరించిన చేనేత సమస్యలు పరిష్కారమైపోతుందని నా విశ్వాసం. మిల్లులను వికేంద్రీకరించాలన్నారు. పెట్టబడి వున్నచోట మిల్లులు ఎన్నో వున్నాయి. కర్మాగారాలు అయిన గిట్టుబాటు కాదంటారు. ఇది పరిశీలించ వలసిన విషయం.

నెల్లూరుజిల్లా చేనేతవారిని సహాయపడ్డమా క్రింద తీసుకొని కమ్మటగూర్చి ఆలోచించెదము.

పలువురు సభ్యులు ఆంధ్రప్రాంతంలో పరిశ్రమలకు శ్రద్ధ వహించలేదని విమర్శించారు. రాజమండ్రిలో పేపరు మిల్లువుంది. బళ్ళారి, ఉయ్యూరు, కాకినాడలో పాలీ టెక్నికలు స్కూళ్లు వున్నాయి. కవన్నపని, సీమెంటు ఫాక్టరీ లున్నాయి. ప్రభుత్వం అనేక పరిశ్రమలకు సహాయం యిస్తున్నది. గుంటకల్లులో స్పిన్నింగ్ మిల్లులో పని ప్రారంభమైంది.

ఇకనైనా విశాఖపట్నంలో నూనె రిఫైనరీని స్థాపించుటకు కాలేక్పు కంపెనీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇవన్నీ మాస్తి అన్యాయం జరిగిందని అనటానికి కారణం కనుపడదు. కనీసం కలిసివున్నంతవరకు డబ్బు పంపిణీలో అన్యాయం జరిగిందని మాత్రం అనకూడదే అవకాశం లేకుండా పనిచేసుకుందాము.

ఆంధ్రదేశపు మిల్లులో పరిశ్రమలలో కార్మికుల స్థితి బాగాలేదని సి. వి. కె. రావు అన్నారు. కాని అది యదార్థం కాదు. ప్రభుత్వ పరిశ్రమలలో యజమానులు కార్మికుల పంచుధాలు చక్కగ వున్నాయి. ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలు అన్ని లాభంతో పని చేస్తున్నాయి. వున్న పరిస్థితులలో పరిశ్రమలశాఖ ప్రశంసనీయంగా పని చేసిందనే చెప్పగలను. దాదాపు విమర్శలకు సంతృప్తికరంగా సమాధానం ఇచ్చామని అనుకుంటాను.

శ్రీ సి. వి. కె. రావుగారి కోత తీర్మానమును ఓటుకు పెట్టగా వీగిపోయింది. సభవారు పరిశ్రమల పద్దును మంజూరుచేశారు. అంతితోటి స్పీకరు సభను మధ్యాహ్నంవరకు వాయిదా వేశారు.

బొంబాయి అమ్మకపు పన్ను వాయిదా

బొంబాయి, జూలై 22: ఒక సరుకు మీద బహుపర్యాయాలు అమ్మకపు పన్ను వసూలు చేయాలన్న ప్రతిపాదనను రెండు నెలలవరకూ వాయిదా వేయటానికి బొంబాయి ప్రభుత్వం అంగీకరించిందని బొంబాయి ఆర్థికమంత్రి హామీ ఇచ్చినట్లు బొంబాయి భారతీయ వర్తకసంఘపు అధ్యక్షుడు నేడు చెప్పడం జరిగింది.

బ్యాంకు ఉద్యోగుల కరువుభత్య సమస్య

బొంబాయి, జూలై 21: ఇండియాలో అన్ని బ్యాంకుల్లోను సుమారు పనిచేసే వారందరికీ వారానికి 39 గంటలకన్నా ఎక్కువపని వుండకూడదని జస్టిస్ పంచాపకేశాస్త్రి అధ్యక్షుడుగా ఏర్పాటు చేయబడిన అఖిల భారత పారిశ్రామిక న్యాయస్థానం వారు నేడు తీర్పు ఇచ్చారు.

తూపని సమయంలో విశ్రాంతి కాలాన్ని జతచేసేందుకు వీలు లేదు ఈ తీర్పు ఆగస్టు 4వ తేదీనుంచి అమలులో వస్తుంది.

ఈ న్యాయస్థానంవారు పనిగంటలు, కరువుభత్యం, వైద్యసహాయం మొదలైన సమస్యల కోర్కెలను గూర్చి విచారించడానికి ఏర్పాటు చేయబడింది ఇందులో కరువుభత్యం పెంపుదలకు సంబంధించిన కోరిక అంత న్యాయముగాలేదని వీరు తీర్పులో పేర్కొన్నారు. దీనివిషయమై సేవ్ అవార్డు బాసున్నదని గూడా వీరి అభిప్రాయంగా తోస్తుంది. అందువల్ల 1951 లో మార్చిలో ఏర్పాటుచేసిన ప్రకారము జీతాలు, భత్యాలు వుంటాయి. వాటిల్లో మార్పు ఏమీ వుండదు.

'నేపాలీ ప్రధానీ, మంత్రివర్గం రాజీనామా ఇచ్చితీరాలి'

సంస్థాన కాంగ్రెస్ అధిష్ఠానవర్గ ఆదేశం

ఖట్మాండు, జులై 21: తన తోడి నేపాలీక్ కాంగ్రెసు మంత్రులతో సహా రాజీనామా యివ్వాల్సిందని నేపాలీ కాంగ్రెసు కార్యవర్గంవారు ప్రధాని ఎమ్. పి. కొయిరాలను ఏకగ్రీవంగా ఆదేశించారు.

మంత్రివర్గపునర్నిర్మాణం విషయమై ప్రధాని కొయిరాలాతున్నా, నేపాలీ కాంగ్రెసు అధిష్ఠానవర్గంవారికిన్నీ యేర్పడిన సంఘర్షణ పర్యవసానంగా ఈ నిర్ణయాన్ని కార్యవర్గం వారు కోరారు. కార్యవర్గంవారు 7 గురు కాంగ్రెసు మంత్రుల జాబితాను తయారుచేసి వారిని మంత్రివర్గంలో చేర్చుకోవాలని కోరారు. కాని వారిని చేర్చుకోడానికి ప్రధాని యిష్టపడలేదు. ప్రస్తుత నేపాలుమంత్రివర్గంలో 11 మంత్రులలో 7 గురు కాంగ్రెసు పక్షంవారు తిక్కవవారు స్వతంత్రులు ప్రభుత్వంవారి సమర్థక అంజాకొనికి, అల్లకల్లోలానికి దారితీస్తున్నదనీ, చిరకాలసివాత్యాగాలవల్ల కాంగ్రెసుకు చేకూరిన గౌరవప్రతిష్ఠలకు భంగం కలుగుతున్నదని కార్యవర్గం చేసిన తీర్మానం తెలుపుతున్నది శ్రీ వి. పి. కొయిరాలా అభిమానులయిన యిద్దరు ప్రస్తుత మంత్రులను సుబర్షమంత్రి, సింగ్ మనసింగ్ గారలను పునర్నిర్మించబడే మంత్రివర్గంలో చేర్చాలని సూచించడం వల్లను, ఎమ్. పి. కొయిరాలా అభిమానులైన ప్రస్తుత కాంగ్రెసు మంత్రులను విమోయించడం వల్లను ఈ సంఘర్షణ యేర్పడిందని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

పార్టీ అదేశం: ప్రధాని విమర్శ

ఖట్మాండూ, జులై 21: కాంగ్రెసు మంత్రుల జాబితాను యిచ్చి దాన్ని అంగీకరించాల్సిందని ఆదేశించే అధికారం కాంగ్రెసు కార్యవర్గం వారికి లేదని కాంగ్రెసు కార్యదర్శికి వ్రాసిన లేఖలో ప్రధాని ఎమ్. పి. కొయిరాలా చెప్పినట్లు ప్రధానికి సన్నిహితులైన వారు అంటున్నారు. 'ప్రభుత్వానికి నాయకత్వం వహించాల్సిందని ప్రార్థిస్తూ మంత్రులను ఎంచుకోవంలో నా స్వేచ్ఛను కార్యవర్గం అతిక్రమించ లేదు. మంత్రివర్గంలోని వారి విషయమై కార్యవర్గం తోక్యం కలిగించుకోగూడదు. కార్యవర్గం నేపాలీ కాంగ్రెసు అధ్యక్షునిచే నియోజింపబడిన సంస్థ అవటంవల్ల ఇట్టిహక్కు దానికి పనికిరాదు. ఇంతేగాక కార్యవర్గం వారి ఆదేశం వాపసున్నా, నా పోదరుడైన వి. పి. కొయిరాలాతున్నూ (నేపాలు కాంగ్రెసు అధ్యక్షుడు) మన్నించకపోవడం నేపాలు కాంగ్రెసు అధ్యక్షుడు మంత్రివర్గ వ్యవహారాల్లో తోక్యం కలిగించుకోగూడదు' అని ప్రధాని కాంగ్రెసు కార్యదర్శికి వ్రాసినట్లు తెలుస్తున్నది.

అభ్యుదయానికి మానవకృషి ముఖ్యం

కమ్యూనిటీ ప్రాజెక్టుసిబ్బా హకులకు నెహ్రూ ఉద్బోధ

నిలోఖేరీలో శిక్షణ ప్రారంభం

నీలూఖేరీ, జులై 21 · కమ్యూనిటీ ప్రాజెక్టు ఉద్యోగులు ఒక 70 మందికోసంగా ప్రారంభించిన శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, స్వయంగా రావడానికి వీలులేక, ఢిల్లీనుంచి రేడియోద్వారా, ప్రధాని పండితనెహ్రూవారిని వారిముందువున్న కార్యం ఎంత గురుతరమైనదో గుర్తించ వలసినదిగా కోరారు.

దేశంనుంచి అన్నిమూలల నుంచి ఈక్షణ పాండడానికి గాను ఇప్పటికే ఈఉద్యోగులు వచ్చారు. ఈక్షణ తరగతులు నాల్గువారాలపాటు జరపాలనుకాయి. దీనిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పనులు ఈకమ్యూనిటీ ప్రాజెక్టులను గూర్చివపని అతిఘనమైనదని దేశాన్ని అభివృద్ధికి తెచ్చి, దేశంలో అనేక జనుల జీవితాన్ని ఉన్నతి పొందించే కార్యక్రమం అని నెహ్రూ వివరించారు. ప్రస్తుతం దేశంలో ఒక 55 కేంద్రాల్లో ఈప్రాజెక్టు పనులు అమలు జరుపబడుతున్నా క్రమంగా, ఇట్టి పద్ధతి ప్రతిగ్రామంలోను జరిగే స్థితి రావాలని తాను ఆశిస్తున్నట్లు చెబుతూ, ఈకార్యక్రమం పనిచేస్తున్నకొద్దీ ఒక విస్తరణంటిది. అది క్రమంగా మెరుగు అయి చెట్టుఅయి, దేశంలో జనం అందరికీ నీడపట్టుగా తియారు కావాలి అన్నారు.

దేశంలో నిరుద్యోగం, దారిద్ర్యం ఇవి పార్లమెంటు శాసనాలవల్ల తొలగింప బడేవికావు. దేశం అభివృద్ధికి ఆటంకం కల్గించే విషయాలు వుంటే, వాటిని తొలగించేందుకు శాసనాలు పనికివస్తాయి. అయితే ఏ దేశం అభివృద్ధి అయినా ఆఖరికి ఆ దేశం జరంచేసే కృషిమీద ఆధారపడి వుంటుంది. అందుకు అంత గట్టిగా పని చేయాలి. డబ్బు పెట్టుబడి గూడా కావలసిన మాట నిజమేగాని, వాటివల్లనే అయ్యేది ఏమీ లేదు. దేశం యొక్క సంపద అంతా మానవుని కృషివల్ల సృష్టింప బడుతుంది.

గ్రామాల్లో పోయి, ఈ కమ్యూనిటీ ప్రాజెక్టు కార్యక్రమాలను నిర్వహించే ఉద్యోగులను గ్రామస్థులమీద జులుం చేయబడిని నెహ్రూ హెచ్చరించారు. వారి దిగ్గనుంచి గూడా తెలుసుకోవలసిన విషయాలు ఎన్నో వుంటాయి. అందువల్ల వారికి స్నేహం చేసి, వారిదగ్గర నేర్చుకోవలసినవి నేర్చుకోవడం, నెప్పవలసినవి చెప్పడం గా పనిజరగాలని నెహ్రూ అన్నారు. ఈ జరుగుతున్న పనిలో వారికి తోడుగూడా భాగస్వాములమన్న భావాన్ని మీరు కల్గించాలి అని ఆదేశించారు.

ఆ అనంతరం కమ్యూనిటీ ప్రాజెక్టు డైరక్టరు ఎస్. కె. డే మాట్లాడుతూ, ఇండియాలో ఒక కొత్తరకమైన పరిపాలనా వ్యవస్థ అభివృద్ధిలోకి తీసుకురావాలని, ప్రస్తుతంవున్న పద్ధతి ఇక ఎంతోకాలం పనిచేయలేదని, ఇతర దేశాల్లోగూడా పాతిపద్ధతులు నశించి పోవడం కళ్ళకు కన్పిస్తూనే వున్నదన్నారు. అందువల్ల ఆ దేశాలపడిన బాధలన్నీ పడకుండా, మనం కొత్త పద్ధతి ఒకదాన్ని స్వయంగా సృష్టించుకోవలసిన అవసరం వున్నదని ఆయన చెప్పారు. అందువల్ల ఈ పనిలో ప్రవేశిస్తున్న వారంతా మృత్యుర్వా, జీవ్యావా, అన్న దృష్టితో పనిచేయాలని ఉద్బోధించారు

కాశ్మీర్‌కు భారత పౌరహక్కుల అన్వయం

వివిధ సమస్యలపై ఢిల్లీలో ఏకీభావం

న్యూఢిల్లీ, జులై 21: రాజ్యాంగంలో ఉటంకింపబడివున్న మూలస్వత్వాలను జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రంపట్ల గూడా అనువర్తింపచేయడం విషయమై ఒప్పందం కుదిరినట్లున్నూ, అయితే, పరిహారం ఇవ్వడాన్ని గురించివున్న వాక్కువక్కటే మాత్రం మినహాయించివేస్తారనిన్నీ తెలుస్తున్నది.

ఈ ఒక్క విషయంలోనే గాక, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కేంద్ర ఆర్థిక వ్యవస్థతో విలీనం చేయడం విషయమై గూడా ఒప్పందం కుదిరినట్లు తెలియవస్తున్నది.

భారత ప్రధానితోను, ప్రభుత్వంలో అతని ఇతర సహచరులతోను కాశ్మీర్ ప్రతినిధులు సూచిస్తున్న సమాలోచనలు జయప్రదం అవుతున్నవని, అనేక వివాదాంశాలలో ఏకీభావం కుదిరిందని అభిజ్ఞులు పేర్కొంటున్నారు. కాశ్మీర్‌లో రాజరికాన్ని రద్దుచేసే విషయంలో జాతీయమహాసభ నిర్ణయాన్ని భారత ప్రభుత్వం ఆమోదించాలని షేక్ అబ్దుల్లా గట్టిగా కోరారు. అందుకు భారత ప్రభుత్వం ఆమోదించింది. కాశ్మీర్ ప్రతినిధివర్గంవారు ఈ రాజరికం అంతం చేయడం విషయమై ఇంతపట్టుదలేలా, తాము కాశ్మీర్ యువరాజు హరిసింగ్‌ను రాజప్రతినిధిగా ఎన్నుకోగలమని, తమ నిర్ణయాన్ని భారత రాష్ట్రపతి గుర్తించవలసివుంటుందని తెలియజెప్పారు. ఈ పదవి వంశక్రమానుగతంగా గాక, రీజంబర్సరాలకు మాత్రం పరిమితం చేయబడుతుంది. కాశ్మీర్ రాజ్యాంగపరిషత్తు, రాజ్యాధినేతపదవికిగూడా ఎన్నికలు జరగాలని తీర్మానించివుంది.

పోగే ఇప్పుడు కుదిరిన ఒప్పందాలన్నింటిని కాశ్మీర్ రాజ్యాంగంలో చేర్చేటందుకుగాను ఒక సూత్రాన్ని ప్రస్తుతం తియారు చేస్తున్నట్లు గూడా తెలుస్తున్నది.

కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా, కాశ్మీర్ ప్రతినిధివర్గం సభ్యులు నేటి సాయంత్రం ప్రధాని నెహ్రూను, ఇతరమంత్రులను కలుసుకొని రెండంటల పాటు సమాలోచనలు జరిపారు. ఈ సమాలోచనలు రాత్రి పొద్దుపోయేదాకా జరిగాయి. ఆ అనంతరం అంతా నెహ్రూ ఇంటిలోనే భోజనం చేసారు.

షేక్ అబ్దుల్లా లేక శ్రీనగర్‌కు పోతానని అనుకున్నారుగాని, ఇప్పుడు ఆ ప్రయాణంగూడా వాయిదా పడేటట్లు కన్పిస్తున్నది. ఈ సమాలోచనలు రెపటిలోగా పూర్తి అయినాయా,

(2-వ పేజీ చూడుడు)

గోవా నాయకులకు విదేశ ప్రవాసం

పార్లమెంటులో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, జులై 21: జూన్ నెల మొదట్లో గోవా రాజకీయ ఖైదీలు కొందరు అకస్మాత్తుగా పోర్చుగల్‌కు తీసుకుని పోబడ్డారని, వారు లిస్బన్ తీరటప్పటికి చాలామంది జబ్బుపడి ఆస్పత్రులకు పంపే అవసరం వచ్చిందనీ ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటులో శ్రీ. సుబ్రమణ్యం గారి ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు. ఆ ఖైదీలు లిస్బన్‌లోనే ఉంచబడతారో, లేక మళ్ళా కడియాకు తీసుకుని పోబడతారో తనకు తెలియదని ఆయన అన్నారు.

ఆఫ్రికన్ వలసలకు తరలింపు

న్యూఢిల్లీ, జులై 21: లిస్బన్‌లో నిర్బంధించబడ్డ గోవా రాజకీయ నాయకులలో ఏడుగురు జూలై 3 తేదీన 'లాంతోమ్' అనే నౌకలో పోర్చుగీస్ పశ్చిమ ఆఫ్రికాలోని ఆంగోలా కాన్సెంట్రేషన్ క్యాంపుకు తీసుకుని వెళ్లబడ్డారని బెల్గాంలోని గోవా కాంగ్రెసు కార్యాలయం గురువారంనాడు ప్రకటించింది. గోవాలో నైతు ఉద్యమస్థాపకుడు రసుమిర్ కామత్ ఈ చర్యలకు నిరసనగా జులై 10 నుంచీ నిరశనవ్రతం సాగిస్తున్నారని ఆ కార్యాలయం ప్రకటించింది.

పర్షియా కొత్తప్రధాని ఘవాంసుల్తానేరాజీనామా

రాజధాని టెహరాన్‌లో మూడురోజుల సంక్షోభఫలితంగా మంత్రివర్గ ప్రతిష్టంభన

టెహరాన్, జులై 21 :- ఇరాన్ ప్రధానమంత్రి ఘవామ్ ఎస్ సుల్తానే రాజీనామా ను షా ఆమోదించినట్లు ఈవేళ ఇప్పుడు అధికారికంగా ప్రకటింపబడింది.

నూతన ప్రధాని ఎన్నిక నిమిత్తం మజ్లీస్ నేటిరాత్రి అత్యవసర సమావేశం జరుపుతుందని స్పీకరు హసన్ ఇమామీ ఆ వెంటనే తెలియజేశారు.

మజ్లీస్ బహుశా డా॥ మొసాదిక్ నే మళ్లీ ప్రధానమంత్రిగా ఎన్నుకోవచ్చునని, కాని ఒక వేళ అది ఏ కారణం వల్లనైనా సాధ్యపడకపోతే డా॥ మొసాదిక్ ముఖ్య అనుచరులలో ఒకరు ఆ పదవికి నియమించబడటం రూఢి అనీ విషయజ్ఞులవల్ల తెలుస్తున్నది.

ఘవామ్ సుల్తానే నియామకానికి వ్యతిరేకంగా ఈవేళ దేశం అంతటా బ్రహ్మాండంగా ప్రదర్శనలు జరిగిన మీదట, షా సుల్తానేను రాజీనామా ఇవ్వవలసిందిగా కోరాడు.

టెహరాన్‌లో ఈ వేళ ఉద్రిక్త ప్రజాసమూహాలు పార్లమెంటు భవనాన్ని ముట్టడి చేశాయి. నిషేధాజ్ఞ క్రింద వున్న కమ్యూనిస్టుపార్టీ సభ్యులుకూడా ఈ ప్రదర్శనలలో పాల్గొని "రాజరికం రద్దుకావాలనీ పెర్షియా రిపబ్లిక్ కావాలనీ" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

ఈ ప్రదర్శనల సందర్భంలో పోలీసుల కాల్పులకు గురి అయి 15 మందికి పైగా జనం నిహతులైనారు. అనేక మంది గాయపడ్డారు. 200 మంది జనం అరెస్టు చేయబడ్డారు.

పోలీసులు సైనికులు టాంకులు మున్నగు మిలిటరీ వాహనాలతో ప్రజాసమూహాన్ని తీసివేసి రాజమార్గాలలో నుంచి పంపగొందులలోకి వారిని తరిమికొట్టారు. నిహతులైన ప్రదర్శనకారుల శవాలుకు [illegible] పార్లమెంటు ఎదుట పోగై హృదయ విదారకంగా రోదన పెట్టారు.

నేటి ఈ హత్యలకు బాధ్యులైన వారిని విచారించి కఠినంగా శిక్షించటం అవుతుందని, సేనల్ ఫ్రంటు నాయకులలో ఒకడైన వాస్సేలీ ప్రజలకు హామీ ఇచ్చారు.

డా॥ మొసాదిక్ మళ్లీ అధికారం స్వీకారం చేయడానికి సిద్ధంగా వున్నట్లు సేనల్ ఫ్రంటు ప్రతినిధులు అయిదుగురు నేడొక ప్రకటనలో తెలియజేశారు. సేనల్ ఫ్రంటును బలపరుస్తున్న మతిగురువు అయాతుల్లా కషాని, నిన్న నొక ప్రకటన చేస్తూ, ఘవామ్‌సుల్తానే బ్రిటిష్ వారి తాబేదారులనీ ప్రజాభిప్రాయానికివిరుద్ధంగా ఈ దేశద్రోహి ప్రధాన మంత్రిపదవిలో ఎంతకాలం నిలబడగలుగుతాడో తాము చూస్తామనీ, పవాలు చేశారు.

సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించటంలో కమ్యూనిస్టు పాలకులు తిరుగుబాటుదారుల అపోసిషేషన్ యొక్క సహాయాన్ని గూడా తాము స్వీకరించగలమని సేనల్ ఫ్రంటు తిరస్కరించ ఆయన స్పష్టం చేశారు.

లక్కవల్లి ప్రాజక్టు

మొదటి ఘట్టం 1955-56 లో పూర్తి

న్యూఢిల్లీ, జులై 21: పైనూరులోని లక్కవల్లి ప్రాజక్టునుగురించి ప్లానింగ్ కమిషన్ పంచవర్ష ప్రణాళికలో ప్రాధాన్యతాక్రమాన్ని నిర్ణయించే సందర్భంలో ఆలోచించినదని ప్లానింగ్ మంత్రి నందా నేడు పార్లమెంటులో ఎల్లడించారు. దీనికి 20 కోట్లు ఖర్చవుతుందనీ, ఇందులో 92 లక్షలు ఖర్చయినవనీ, ప్రాజక్టులో మొదటిఘట్టం 1955-56 నాటికి పూర్తి అవుతుందనీ ఆయన తెలియజేశారు.

తూర్పు బెంగాలు కొత్త గవర్నరు

కరాచీ, జులై 21. కలకత్తా 'మార్నింగ్ న్యూస్' పత్రిక మాజీ సంపాదకుడయిన అబ్దుల్ రహమాన్ సిద్దికీని ఫెరోజ్ ఖాన్ నూన్ స్థానే ఆక్టింగ్ గవర్నరుగా నియమించినట్లు నేడు అధికారప్రకటన వెలువడింది. ఫిరోజ్ ఖాన్ నూన్ మూడు నెలల సెలవుపై వెళ్లుతున్నాడు.

ట్యూనీషియాపై సమితి సమావేశం లేనట్లే

న్యూయార్క్, జులై 20: ట్యూనీషియా సమస్యను చర్చించే నిమిత్తం విశ్వరాజ్య సమితి ప్రత్యేక సమావేశం జరపాలని ఆసియా-ఆరబ్ రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానానికి సమితి సభ్యులు 60 మంది తమ సమాధానాలు తెలుపటానికి ఇచ్చిచిరకాలమైంది. తెలుస్తున్న వివరాలను పట్టి తీర్మానానికి తగినంత బలం-31 కోట్లు రానందువల్ల విరిగిపోయినట్లేనని సి. బి. ఐ. విలేకరి తెలియజేస్తున్నాడు. తీర్మానాన్ని ముందట అనుకున్నంత మంది బలపరచలేదని- ఆసియాదేశాలే అయిన సయాం తటస్థంగా వూరుకున్నదని తెలుస్తున్నది.

ఈ ప్రయత్నం విఫలమైనప్పటికి దీనివల్ల ట్యూనీషియా సమస్యను సమితి సాధారణ సమావేశ కార్యక్రమంలో తప్పనిసరిగా చేర్చ అవకాశం ఏర్పడిందని మాత్రం భావించబడుతున్నది.

రష్యాలో తిరిగి మాజీ ప్రధాని హిలాలీపాషా మంత్రివర్గం

కైరో, జులై 21: 8 వారాల క్రిందట రాజీనామా ఇచ్చిన హిలాలీ పాషా ఈ వేళ మళ్లీ తూజపు ప్రధాన మంత్రిగా అధికార స్వీకారం చేశారు. తన పాత మంత్రివర్గంలోని సభ్యులను చాలామందిని, హిలాలీ పాషా తన కొత్త మంత్రివర్గంలోకి తీసుకున్నారు.

అంతఃపూర్వం 8 వారాలపాటు ప్రధానమంత్రిగా పని చేసిన శ్రీ పాషా తాని పదవిని యిక నిర్వహించలేనని ఫరూక్ రాజుకు స్పష్టం చేశారు. ఫరూక్ రాజు ఎంత బలవంతం చేసినా శ్రీ పాషా తన రాజీనామాను ఉపసంహరించుకోకపోయేటప్పటికి, ఆయన ఆ రాజీనామాను ఇష్టం లేకపోయినా అంగీకరించక తప్పనిపరి అయింది.

శ్రీ పాషా తన అల్లుడితో సహా నిన్నటి బుధవారంనాడు యూరోపుకు ప్రయాణమైపోతడానికి నిశ్చయించాడు

బియ్యంధర 17-8-0 కు మించరాదు

పశ్చిమ బెంగాల్ కోరిక

కలకత్తా, జులై 21. కేంద్రం సవ్యయిచేసే బియ్యంధర కలకత్తా లేదనీ ధరకు మించబడరాదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం భారతప్రభుత్వాన్ని కోరిందని ముఖ్యమంత్రి నేడు శాసన సభలో ప్రకటించారు కలకత్తా లేదనీ ధర మణుకు 1 కి 17-8-0.

మొసాదిక్ ప్రధానిగా మజ్లీస్ ఎన్నిక

టెహరాన్, జులై 22: నేడు పర్షియా పార్లమెంటు దిగువసభ (మజ్లీస్) డా॥ మొసాదిక్‌ను తిరిగి ప్రధానిగా ఎన్నుకున్నది.

గంటల పంచాంగం

నందన సంవత్సర శ్రావణ శు॥ ప్రథమ
1952 సం॥ జూలై 23 బుధవారం
శు॥ ప్రథమ ఉ 7-30 అర్వా 24-0
వర్జ్యం సా 5-13 ల 7-7 కు.
శు॥ ద్వితీయ జూలై 24 గురువారం
శు॥ ద్వితీయ ప 10-8 అర్వా ప 6-0
వర్జ్యం సా 7-33 ల 9-21 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని మొనదిండిన పదవర
యుత్రియమ తన మనంబున కగు ప
వాదంబుల పవిపేయమునకు వసాయమ
పరమధర్మపదమును నెల్లన్. (మహాభారతము)

నందన సం॥ శ్రావణ శు॥ ప్రథమ
బుధవారం

ఆంధ్రరాష్ట్రం

భాషా రాష్ట్ర సమస్యపై కమ్యూనిస్టు సభ్యుడు ప్రతిపాదించిన సాధారణ తీర్మానం ప్రజా ప్రతినిధుల సభలో ఏమైందో, ఆంధ్ర రాష్ట్ర సత్వర నిర్మాణావశ్యకతపై కేంద్ర ఎగువసభలో సోషలిస్టు ప్రజాపార్టీసభ్యుడు ప్రతిపాదించిన తీర్మానంగూడా అదే అయింది మొత్తం 114 మంది సభ్యులు ప్రతిఘటించగా, 26 మంది సభ్యులుమాత్రమే బలపరిచినందున మొన్న ఎగువ సభలో తీర్మానం వీగిపోయింది.

ఉభయ సభలలో వచ్చిన ఈ రెండుతీర్మానాలను ప్రతిఘటించ డానికి కాంగ్రెస్ పార్టీ ముందుగానే నిర్ణయించుకున్నది. అందుచేత, ఈ తీర్మానాల పై ఇందుకు భిన్నమైన నిర్ణయం జరుగుతుందని ఎవరూ ఊహించి వుండలేదు. కాబట్టి తీర్మానాల ఓటమికి ఆశాభంగం చెందనవసరంలేదు.

ప్రజా ప్రతినిధుల సభలో రెండు రోజులు, స్టేట్స్ కౌన్సిలులో మరిరెండురోజులు జరిగినచర్చలో ప్రధాని నెహ్రూ ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంలో తన నిశ్చితాభిప్రాయాలను పునరుద్ఘాటించడం జరిగింది.

ఆంధ్రరాష్ట్రంవిషయంలో భారతప్రభుత్వం 1949 అంత్యభాగంలోనే కావలసిన చర్యలన్నిటినీ తీసుకొని వున్నందున ప్రజాపార్టీ సభ్యుడు తెచ్చిన ఈతీర్మానం అప్రస్తుతమవుతున్నదని నెహ్రూ సమాధానం ఇచ్చారు. ఐతే, లోగడ తీసుకున్న చర్యలవల్ల విభజన తతంగం కొంతవరకు జరిగినప్పటికీ: ఆంధ్రులకు సంబంధించినంతవరకు ఫలితం మాత్రం శూన్యమే అయింది. భారత ప్రధాని కూడా ఆ విషయాన్ని కాదనడంలేదు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి అడ్డంకులుగా వున్న ఒకటి రెండుప్రతిబంధకాలూ తొలగిపోతే వెంటనే కార్యాచరణకు దిగగలమని హామీ యిచ్చిన ప్రధానినెహ్రూ ఇప్పటికీ అదే విషయాన్ని పునరుద్ఘాటిస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర సత్వర నిర్మాణానికి రాయలసీమ వ్యతిరేకత కంటేకూడా మద్రాసు నగర భవిష్యత్తు విషయమే అతి ప్రధానమైన ఆటంకమన్నదే ప్రధానినెహ్రూ అభిప్రాయం.

మద్రాసు నగర భవిష్యత్తుపై ఉభయులలో ఎవరినికూడా కేంద్రప్రభుత్వం వత్తిడిచేసి నిర్బంధించ లేదని చెబుతూ పండిట్ నెహ్రూ, ఆచరణసాధ్యమైన ధోరణిలో ప్రజాభిప్రాయానికి అనుగుణంగా శెలవిచ్చారు.

ఈ సమస్యను తేల్చుకోవాలని ఉద్బోధించారు. "అనేక సార్లు ముఖ్యులవరోధంగా ప్రత్యక్షమైన ఈ మద్రాసు సమస్యను ఆంధ్రరాష్ట్రాభిమానులు తేల్చగలిగిన పక్షంలో ఏమాత్రం విలంబనం లేకుండా రాష్ట్రాన్ని ఏర్పాటుచేస్తామని మాట ఇస్తున్నాను," అని కూడా ప్రధాని మరొకసారి స్పష్టపరిచారు.

ఆంధ్రరాష్ట్ర అవతరణ విషయంలో ఆటంకాలు సృష్టించాలనే ఉద్దేశ్యం భారత ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని నెహ్రూ చెప్పడం ఇది మొదటి సారి కాదు.

మద్రాసు నగరం విషయంలో ముఖ్యమైన రాజకీయ పక్షాలమధ్య ఏవిధమైన భేదాభిప్రాయమూ లేదుకాబట్టి, ఇక రాష్ట్ర నిర్మాణం విషయంలో కార్యదక్షత మీద పడసిన బాధ్యత ఆంధ్రులదే అయి వున్నది.

ఆంధ్రమహాసభ తదితర వర్గాల అధ్వర్యాన త్వరలో జరపదలచిన సర్వపక్ష సమావేశం ఈ విషయంలో ఒక స్థిరమైన నిర్ణయానికి రావడం ఎంతైనా అవసరం. ఆ సమావేశంలో పాల్గొనడానికి కాంగ్రెస్‌వారికి కూడా ఏవిధమైన అభ్యంతరమూ వుండదనీ, వుండరాదనీ మా అభిప్రాయం.

ఆ సమావేశంలో ఒక సంయుక్త కార్యక్రమాన్ని తయారుచేసి, తీర్మానరూపంలో భారత ప్రభుత్వానికి సమర్పించి ఆంధ్రరాష్ట్ర శీఘ్ర అవతరణకు అన్నివౌపులవారూ దోహదం చేయాలి.

రాష్ట్రనిర్మాణంవిషయంలో ఆలస్యం జరిగినకొద్దీ ప్రయోజనం కంటే ప్రమాదమేఎక్కువ కాబట్టి, నష్టపడేది ఆంధ్రులే. ఎంతత్వరగా రాష్ట్రం ఏర్పడితే అంత మంచిదనీ, అంత శుభప్రదమనీ వివిధ పక్షాలు, ప్రముఖులు గ్రహించవలసిన సమయం ఇది.

నూలు ధరలను నిర్ణయించే పద్ధతి

మదరాసు, జూలై 22: పరిశ్రమల మంత్రి డాక్టర్ యు. కృష్ణారావుగారు ఇవ్వాళ అసెంబ్లీలో నూలు ధరలను నిర్ణయించే ముందు కేంద్ర ప్రభుత్వం గాని, బొంబాయి టెక్స్‌టయిల్ కమిషనరుగాని, ధర నిర్ణయబోర్డుగాని రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించుటలేదని శ్రీ ఎ. కె. అరుణాచలంకు తెలియజేశారు.

ప్ర: ధరల నిర్ణయబోర్డులో మనవారి కొరకయినా ప్రాతినిధ్యం వుందా?

స: టారిఫ్‌బోర్డువారు నిర్ణయించిన సూత్రముల ప్రకారం టెక్స్‌టయిల్ కమిషనర్ కాటన్ కమిటీతో సంప్రదించి ధరలను నిర్ణయిస్తారు.

శ్రీ వి. వి. రామస్వామి ఉపప్రశ్నకు సమాధానంగా నూలు ధరలను నిర్ణయించేముందు కంట్రోలు వస్తువుల డైరెక్టరును సంప్రదించటంలేదు.

శ్రీ ఆండోనీ పిళ్లై: ధరల నిర్ణయ సూత్రంలో తిప్పవుందా, లేక అమల్లో లోపంవుందా.

స: ప్రతి ధరలను ప్రతినెలా, నూలు ధరలను మూడు నెలల కొకసారి చెక్ చేస్తారు. అందువలన కొన్ని వ్యత్యాసాలు తప్పవు.

శ్రీ డి. సీతారామయ్య: నూలు ధరలు ప్రతి ధరకు అనుగుణంగా వుండాలని కేంద్రమును కోరగలరా?

స: అనేకసార్లు కోరాము.

శ్రీ జాగిరెడ్డి ఈ రాష్ట్రం నూలు ఎక్కువ తయారుచేసే రాష్ట్రమైనందున ధరల నిర్ణయబోర్డులో మదరాసు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం కోరగలరా?

స: ఈ విషయమై శ్రద్ధగా ఆలోచిస్తాం.

ఆండోనీపిళ్లై: ధరల నిర్ణయ సూత్రమును మదరాసు ప్రభుత్వం ఆమోదించిందా?

స: ధరల నిర్ణయంలో మదరాసు ప్రభుత్వానికి ఏమీ సంబంధంలేదని తెలిపివున్నాను.

రాష్ట్రంలో ఖైదీలు

మదరాసు, జూలై 21: ఖయిదీలను ఏ ప్రాంతంవారికి ఆ ప్రాంతంలో వుంచుటగురించి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారని న్యాయమంత్రి శ్రీ కుట్టి కృష్ణనాయర్ అన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రశ్నకు సమాధానం ఇస్తూ 1952 మే ఆఖరువరకు ఏ జైల్లో ఎంతమందివుండవలసింది, ఎంతిమంది వుందీ తెలియజేశారు.

మద్రాసు విషయం తేల్చుకుంటే వెంటనే ఆంధ్రరాష్ట్రనిర్మాణం: నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, జూలై 21: "మద్రాసు నగరం ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ఇప్పుడు ప్రధాన ఆటంకంగా ఉన్నది. ఇంతకుముందు అనేకసార్లు కూడా అది ఆటంకంగా పరిణమించింది. ఆంధ్ర రాష్ట్రాన్ని కోరేవాళ్లు ఆ ఆటంకాన్ని గడిస్తే ఒక్కరవ్వ ఆలస్యం కూడా చేయకుండా రాష్ట్రాన్ని ఇచ్చివేస్తాము. అయితే ఆ విషయమై దానికి సంబంధించిన పక్షాలు ఒప్పందం కుదుర్చుకోవలసిందేకాని, రూపాయిని ఎగరేసి బొమ్మ, అక్షరాలను పట్టి తేల్చే విషయంకాదు. ఆ అంశం మీద కేంద్ర ప్రభుత్వం ఎవ్వరినీ నిర్బంధించలేదు. దానిని నిర్ణయించటానికి సుప్రీంకోర్టు జడ్జీలకో, ఇతరులకో నియమించటం ఎట్లాగోకూడా వాళ్లు కోరటంలేదు" అని భారత ప్రధాని నెహ్రూ నేడు స్టేట్స్ కౌన్సిల్‌లో ఆంధ్రరాష్ట్ర తీర్మానమీద జరిగిన చర్చలో జోక్యం కలిగించుకుని స్పష్టపరిచారు.

(నెహ్రూ ప్రసంగంలో కొన్ని అంశాలు నిన్నటి పత్రికలో ప్రకటించబడ్డవి)

"ఆంధ్ర రాష్ట్రాన్ని వెంటనే ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకోవాలని ఈ తీర్మానం కోరుతున్నది. కాని మేము 2½ సం॥ల కిందటనే ఆ చర్యలు తీసుకున్నాము. మద్రాసు శాసన సభను 1949 నవంబరులో సంప్రదించాము. విభజన సంఘాన్ని కూడా నియమించాము. చేయదగిన పనులన్నిటినీ చేశాము. కాని చివరకు అకస్మాత్తుగా ఆటంకం కలిగింది. ప్రధాన పక్షాలమధ్య ఒప్పందం లేకపోవటం వల్లనే మేము ఏమీ చేయలేక పోతున్నాము.

వీలయినంతవరకూ సమాధానం కుదిరిన మీదనే ఆంధ్రరాష్ట్రం ఏర్పడాలని నేను అభిప్రాయపడుతున్నాను. ఒప్పందానికి ప్రత్యామ్నాయం కాస్తో, కూస్తో బలవంతపెట్టి నిర్ణయాలను ఆమలుజరిపించటమే. ఈ విధంగా చేస్తే, కాలక్రమేణా కొత్తరాష్ట్రాల అభివృద్ధికి అడ్డుతగిలే వాతావరణం ఏర్పడుతుంది.

ఆంధ్రరాష్ట్రం విషయమై జనవాక్యం తీసుకోమని సూచించబడ్డది. జనవాక్యం దేనికి? ఆంధ్రులు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ ఉన్నారని నేను అంగీకరిస్తున్నాను.

ఇంక రాష్ట్ర నిర్మాణ సంబంధమైన చిక్కులు గమనించాలి. అన్ని విధాల ఒప్పందం, సద్భావం వున్నప్పుడే పరిపాలన, ఆర్థిక వ్యవహారాలు మొదలైన అంశాల విభజన చాలా చిక్కులతో వుంటుంది. ఒప్పందం, సద్భావం లేనప్పుడు అవి మరీ వికటిస్తవి.

భావసంతృప్తికన్నా వాస్తవికతృప్తి ముఖ్యం

వెంటనే రాష్ట్రం ఏర్పాటుచేస్తే అది మానసిక సంతోషాన్ని భావసంతృప్తినీ ఇవ్వకచ్చును. కాని ఆ ఏర్పాటువల్ల కొత్త చిక్కులేమీ రాకుండా చూసుకోవాలి. భావసంతృప్తికన్నా వాస్తవిక పరిస్థితులకే ప్రాధాన్యత ఇవ్వాలి.

దేశంలో రాష్ట్రాల సంతృప్తికరంగాకాని, సుఖమయంగాకాని పోతుబద్ధంగాకానీ లేదని నేను అంగీకరిస్తాను. అయితే అవి పరిపాలనా సౌకర్యం మొదలైన అంశాలదృష్ట్యా ఏర్పడినవి.

భాషాప్రయుక్త విభజన పనికిరాదు

దేశాన్ని భాషల ప్రకారం విభజించటానికి ప్రభుత్వం అంగీకరించదు. ఇది చాల చిక్కులతో కూడినపని కావటమే కాదు. దానివల్ల ఆర్థికాభివృద్ధి పథకాలు కూడా దెబ్బతినగలవు. దేశాన్ని అట్లా విభజించటానికి అంగీకరిస్తే కనీసం-10 సం॥లవరకైనా, వాదప్రతివాదాలు, తగాదాలు, పరిష్కారసంఘాలు మొదలైన వాటితో దేశం మూరుమోగిపోగలదు."

అలస్యం అయినకొద్దీ విభేదాల పెరుగుదల

అప్పుడు ఎన్. జి. రంగాగారు ఈ విధంగా ప్రశ్నించారు.

"ఆలస్యం అయిన కొద్దీరాష్ట్ర సమస్యమరింత చిక్కుపడి పోవటం లేదా? ఒప్పందం ఆంధ్రవాయకులంతా మద్రాసులేకుండానే రాష్ట్రం నుతీసుకొనవటానికి కె. వి. పి. నిపేక్షగా అంగీకరించారు కదా?

నెహ్రూ దానిని నేను కొంతవరకూ ఒప్పుకుంటాను. అయితే ఆంధ్ర ప్రతినిధులలోముఖ్యులు కొందరికి దానిని ప్రతిఘటించారు.

పి. జి. కె. రెడ్డి: (మైసూరు పోషలిస్టు) మిమ్మల్ని కలుసుకుని రాయలసీమ ఆంధ్ర ప్రాంతంలో జేరదలచి నప్పిన ప్రతినిధుల అర్థనలను మీరు పరిశీలించారా?

నెహ్రూ: (జవాబు లేదు.)

హెచ్. డి. రాజా (వ్య): సరిగా ఒప్పందం కుదిరే సమయానికి అటంకం వచ్చిందన్నారు. ఏమిటది?

నెహ్రూ: (జవాబులేదు)

ఒక కమ్యూనిస్టు సభ్యుడు: ఆంధ్రరాష్ట్రంలో కలిసివుండాలనే తెలంగాణా ప్రజల కోరికను మీరు అంగీకరిస్తారా?

నెహ్రూ: ఎంత మాత్రమూ అంగీకరించను

పి. సుందరయ్య: వివిధ ప్రజలను దగ్గరపరిచేసుకునివచ్చి ఒప్పందం కుదర్చటానికి మీరు ప్రయత్నిస్తారా? ఈ సమస్య ఏడాదికో, రెండేళ్లకో మరీ ఎప్పటికో పరిష్కారమయేది చెప్పుతారా?

నెహ్రూ: దానికి జవాబు చెప్పటం కష్టం. వ్యవహారం ప్రజల చేతులలోనే వున్నది. ఈ సమస్య మీద ప్రకటన చేయటం సుంచిది కాదు.

ధూళిపాళ్ల నరసింహం: అసలు తీగాదా మద్రాసు నగరమే అది తమిళులకి పోవాలనిమేము అభిప్రాయపడుతున్నాము. ప్రధాని కూడా అది తమిళులకి పోవాలని చెప్పి తన పలుకుబడితో ప్రజలకు నచ్చచెప్పి, సమస్యను వెంటనే ఎందుకు పరిష్కరించ కూడదు?

నెహ్రూ: ఒక కూరి కె. వి. పి. నిపేక్షకను చదవమని మిమ్మల్ని కోరుతున్నాను. అందులో మద్రాసును గురించి ఎదో చెప్పాను కాని అది జాగ్రత్త జ్ఞాపకంలేదు. ఇప్పుడు అటువంటి అంశాల మీద అభిప్రాయాలను వెల్లడిస్తే, అక్కడి ప్రజల్లో జాపలుకుబడి తగ్గిపోతుందని సభ్యులు గమనించాలి. రాయలసీమ విషయమై నేను ఏమీ చెప్పటంలేదు. ఆ ప్రజలు ఏమి నిర్ణయం చేసుకుంటే అదే అమలులోకి వస్తుంది.

పంచాయితీలలో వార్డుల విభజన

అసెంబ్లీలో ప్రశ్నలకు మంత్రి సమాధానం

మద్రాసు, జూలై 22: పంచాయితీలలో వార్డుల విభజన ఆయాపంచాయితీల అభిప్రాయం తీసుకొని చేయబడుతోందని ఈవిషయమై ప్రజాభిప్రాయంబటయుటకు చట్టంరీత్యా ఏవిధమైన నియమకోశములేదని స్థానిక పరిపాలనాశాఖామాత్యుడు శ్రీ యన్. శంకరరెడ్డిగారు శ్రీ వి. శ్రీకృష్ణ గారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ వార్డుల విభజన విషయమై కొన్నిపిర్యాదులు అందియున్నవని వాటిని గూర్చి చర్య తీసుకోడానికి అని లోకల్ బోర్డులు మునిసిపాలిటీల ఇన్‌స్పెక్టరుకు పంపబడ్డాయనికూడా వారు చెప్పారు

శ్రీ సుబ్బారెడ్డి గారు.-ప్రభుత్వం వారు తమపక్షానికి పరాజయములు కలుగునేమోయనే భయంవల్ల ఎన్నికలను ఆలస్యం చేస్తున్నారా?

స:-ఎన్నికలను ఆలస్యమేమీ చేయలేదు.

పంచాయితీ ఎన్నికలు కొత్తగా ఏర్పడబోయే, వాటికికూడా జరుపుతారాయనే ప్రశ్నకు సమాధానంగా ఇపుడుంతేవాటికి మాత్రమే జరిపేట్టు మంత్రిగారు చెప్పారు.

రాళ్ళపాడు యిర్రిగేషను డివిజను

నెల్లూరు జిల్లాలో రాళ్లపాడు ఇర్రిగేషను డివిజను ఎత్తివేయ లేదనిపత్రికల్లో వచ్చిన మంత్రి శ్రీ యన్. రంగారెడ్డిగారు శ్రీ కె. కృష్ణరావు ప్రశ్నకు బదులుగా చెప్పారు.

ఔషధ బాధితులకు కూలీఎగవేత

ఔషధ నివారణ పనులలో పని చేసినవారికి కంట్రాక్టరులు పూర్తి కూలీ మొత్తాలను కొన్ని చోట్లలో యివ్వలేదని పిర్యాదులు అందినమాట నిజమేనని వాటి విషయమై జిల్లా కలెక్టరులతోను ఔషధ నివారణకమీషనరుతోను సమాలోచించి పిర్యాదులను పరిశీలించారని యిపుడు కొన్ని ఔషధ నివారణ పనులు ప్రభుత్వమే కొనసాగించుటకు నిశ్చయించడమైనదని రెవిన్యూమంత్రి శ్రీ మాణిక్యవేలు నాయకరుగారు శ్రీ టి. జాగిరెడ్డిగారి ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. ఈ పనులు కంట్రాక్టరులే నిర్వహించే సందర్భంలో ప్రభుత్వం యిచ్చే ధనంలో కనీసం 87½% పనివారికి కూలీక్రింద యివ్వవలసినట్లు షరతుపెట్టి నిర్బంధింప బడుచున్నదని కూడా ఆయన చెప్పారు.

శ్రీ జాగిరెడ్డిగారు: ఎంతమంది కంట్రాక్టరుల మీద పిర్యాదులు వచ్చాయి?

స: వచ్చినపిర్యాదులను పరిశీలించి ప్రభుత్వ డిపార్టుమెంటు ద్వారా పనులు జరిపేట్టు వుత్తరువుచేశాము.

శ్రీ వేమారెడ్డిగారు: కంట్రాక్టరులకు పరిగా చెక్కులు అందని కారణంగా వారు పనివారికి చేతవాలివ్వకపోయినమాట నిజమా?

స: బడ్జెటు మొదట కాలువ కాలలకే ప్యాసైపెండువ చెక్కులు కొంత ఆలస్యమైనవి. ఇపుడట్టి అలస్యమేమీ జరగడంలేదు.

శ్రీ కె. నాగిరెడ్డి: విశ్వాధారంగారు. ప్రభుత్వం బడ్జెటు ఆమోదానికి ఆగవలసిన అవసరంలేదు. వారు కావలిస్తే కంటింజెంటో నిధినుండి తీసుకొని ఉండవచ్చునే?

స: ప్రభుత్వం అదేమార్గం అనుసరించింది.

పనివారికి రోజుకు 12 అణాలనుండి తూ 1-8-0 వరకు కూలీ యివ్వబడుతోందని ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రిగారు చెప్పారు.

శ్రీ వి. రామమూర్తి: కంట్రాక్టర్లు పనివారి కూలీలను ఎగకొట్టినందుకు వారిమీద ప్రభుత్వం ఎట్టిచర్య తీసుకొన్నది?

స: సభ్యులు అట్టికేసుల వివరాలను తెలియజేస్తే ప్రభుత్వంవాటివిషయమై ఆలోచించగలదు.

శ్రీకాకుళంలో ఔషధనివారణకు రోడ్ల నిర్మాణం

విశాఖజిల్లా విభజన కాకముందు బర్మాకొండికీలకు పనికల్పించేనిమిత్తం 1943-46 మధ్య 70 మైళ్ల పొడుగున 26 రోడ్లు దాదాపు రూ 40 లక్షల వ్యయముతో వేయబడ్డవి. ఆ 26 రోడ్లలో 13 రోడ్లు 54 మైళ్ల దూరానికి పూర్తి అయినవి. 13 రోడ్లు అసంపూర్తిగా నుండినపుడు ఔషధనివారణ పనులు మానివేయబడ్డవి అసంపూర్తిగ ఆగిపోయిన 13 రోడ్లు, పూర్తిఅయిన 8 రోడ్లు ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలో ఉన్నాయి. వాటి పాడవు వ్యయముల గూర్చి వివరాలు తెలియవు, అని స్థానిక పరిపాలనా మంత్రి శ్రీ యన్. శంకరరెడ్డిగారు శ్రీ జి. లచ్చన్నగారి ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

శ్రీ లచ్చన్నగారు: ఆ రోడ్లు పేసి నప్పటినుంచి యిప్పటివరకు మరమతు పనులే జరుపలేదుగదా?

స: ఆ రోడ్లు జిల్లాబోర్డుల ఆధీనంలో ఉండగలవు గావున ఆవిషయం జిల్లాబోర్డుకు తెలుపుతాము.

కడపలో గంజికేంద్రాలు

కడపజిల్లా మొత్తంమైన 407 గంజి కేంద్రాలు పని చేస్తున్నవని యే కేంద్రమును ప్రభుత్వం ఎత్తివేయ లేదని రెవిన్యూమంత్రి శ్రీ మాణిక్యవేలు నాయకరుగారు శ్రీ శివరామరెడ్డిగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీ శివరామరెడ్డిగారు:-25 కేంద్రాలు ఎత్తివేసిన మాట వాస్తవం కాదా?

స:-ప్రభుత్వానికి అట్టి భోగట్టా ఏమీ రాలేదు.

శ్రీ టి. జాగిరెడ్డి:-కడప జిల్లాలో కలరావ్యాధి ఎక్కువగా వున్నందున గంజి కేంద్రాలకు బదులు ఆహార కేంద్రాలు స్థాపించి ప్రజలలో పుష్టిని చేకూర్చి వ్యాధి నిరోధించుటకు తోడ్పడుతారా?

స: ఆహార కేంద్రాలస్థాపన గూర్చి ప్రత్యేకంగా ఆలోచించదలసి యుండును.

కాంగ్రెసుకు ఎన్నికలలో విజయం చేకూరిన చోట్లలో నే ఎక్కువగా గంజికేంద్రాలు స్థాపించారాయని ఒక సభ్యుడు ప్రశ్నించగా గంజి కేంద్రాలకు రాజకీయాలకు సంబంధం లేదని మంత్రిగారు అన్నారు.

చెన్నరాష్ట్రంలో చేరిన హైదరాబాదు గ్రామాలు

కృష్ణాజిల్లాలో పర్చాల జాగీరు గ్రామాల రైతులనుండి కిస్తు వసూళ్లు వాయిదా వేయమని విజ్ఞప్తి యేమీ అందలేదని రెవిన్యూమంత్రి శ్రీ మాణిక్యవేలునాయకరుగారు శ్రీ వి. రామారావు ప్రశ్నకు బదులుగా తెలిపారు. తమరాష్ట్రంలోచేరిన ఆపది గ్రామాలలో ఇంకా కిస్తుబాకీలేమైనా ఉన్నవాయని ఆయన అడిగగా ప్రభుత్వం వారు యీ విషయాలన్నీ పరిశీలించటానికి ఒక ప్రత్యేక సెటిల్‌మెంటు ఆఫీసరును నియమించి యున్నదని అతడు యీసమస్యలన్నిటిని విచారణ చేస్తున్నాడని మంత్రిగారు సమాధానమిచ్చారు.

ఆగ్రామాలు యీరాష్ట్రంలోచేరిన మీదట శిస్తుమార్పు లేమైనా జరిగిందా యని శ్రీ వేట రామారావుగారు తెలుసుకోవాలని అడిగారు.

స:-వెనుక ఆగ్రామాలు జమీందారీ గ్రామాలుగా నుండినవి. ఇపుడు ఇక్కడ చేరిన తరువాత రయిత్వారీ పద్ధతికి మార్చడం జరిగింది.

డిటెన్షన్ చట్ట సవరణ బిల్లు

పార్లమెంటు చర్చ

న్యూఢిల్లీ, జూలై 21: నేడు పార్లమెంటులో ప్రతిపక్షం తాలూకు ప్రముఖ సభ్యులు శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీ ఎన్. సి. ఛటర్జీలు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని విమర్శించారు. వీరి ఇద్దరివాదం ఒకేవిధంగా వుంది. దేశంలో ఇప్పుడు అవసరపరిస్థితి ఏమీ ఏర్పడలేదు అందువల్ల ఇట్టిబిల్లు ఇప్పుడు అనవసరం అని ఈ ఇద్దరు వాదించారు.

శ్రీ ఛటర్జీ హెబియస్ కార్పస్‌పిటిషన్‌లు పుచ్చుకొని, కోర్టులకువచ్చిన పెటిషన్లులను తాము చూచామని, వారి ముఖాల్లో తనకుద్వేషం పేరుకువున్నట్లుకల్పించిందని అట్టి ద్వేషాన్ని పెంచడం దేశానికి ఉపద్రవకారి అని, అందువల్ల ఇట్టి బిల్లును తీసుకురావడం తగదని, మరో వాదం గూడా సభివారికి విన్పించారు.

శ్రీ గోపాలన్ రెండోవాడు ప్రజలమీదుగా పడిచిపోయింది. ప్రజలకు ప్రభుత్వంమీద విశ్వాసం వుంటే ఇట్టి బిల్లులు అవసరమని శ్రీ గోపాలన్ వాదించారు. ఈ బిల్లుఅంటే చాలా మంది ప్రజలకు నచ్చడంలేదు. దీన్ని ప్రజాభిప్రాయ సేకరణకు పంపిస్తే ఆ సంగతి తెలుస్తుంది అని అనియన అన్నారు.

బిల్లును బలపరుస్తు నల్లూరు కాంగ్రెసు సభ్యులు మాట్లాడారు. శ్రీ దేవీదత్తు పంత్ తన చిన్న నాటి అనుభవాలను పేర్కొంటూ, ఆరోజుల్లో తానుపట్టి రాడీగా తిరుగుతున్నప్పుడు తనతండ్రి తిన్నగా బిలో పెట్టి శాసించేస్తూ వుండేవాడని. తర్వాత, తర్వాత ఆ రాడీ కనం తగ్గిపోతున్న దగ్గరనుంచి ఆ పనిచేయడం ఆయనగూడా తగ్గించి వేశాడని, ఆలాగే, కమ్యూనిష్టుపార్టీ వెనకపని రాజకీయ పక్షాలను శిక్షించడంలో తప్పేమీలేదని చెప్పారు.

సౌరాష్ట్రంనుంచి వచ్చిన శ్రీ ఎన్. పి. జాత్వానీ మాట్లాడుతూ దేశంలో సమాజ విచ్ఛిన్నశక్తులు బాగా ప్రబలంగా వున్నాయని, తానువచ్చిన రాష్ట్రంలో బందిపోటులబాధ అంతకన్నా ఎక్కువగా వున్నదని, అందువల్ల ఈ బిల్లులోని అధికారాలుగనుక ప్రభుత్వానికి లేకపోతే శాంతి భద్రతలను కాపాడటం కష్టంఅయిపోతుందని స్పష్టం చేశారు.

శ్రీ బి. ఎన్. దాతార్ మాట్లాడుతూ, పోలీసులు కొంతమంది అచ్చటా, ఇచ్చటా, కొంత విచ్చలవిడిగా వ్యవహరించినా, ప్రభుత్వం ఈచట్టంవల్ల వచ్చిన అధికారాలను దుర్వినియోగంచేసి, రాజకీయపక్షాలను భయపెట్టడానికి ఉపయోగించినట్లుచూపించే సావకాశం ఎచ్చటా లేదని, ప్రభుత్వం దేశంలో శాంతి, భద్రతలను కాపాడటానికి బిహా, మరోఅందుకు ఈ అధికారాలను కోరడంలేదని అందువల్ల స్పష్టమౌతున్నదని వ్యక్తం చేశారు.

శ్రీ మతి సుభద్రా జోషీ మాట్లాడుతూ వుండగా వర్షనేటికి ముగింపుకు వచ్చింది.

కాశ్మీర్‌కు భారత పౌరహక్కులఅన్వయం

(1-వ పేజీ తరువాయి)

ఆయన పడతారు. లేదా, అనుకొంటారు.

భారత ప్రభుత్వానికి, కాశ్మీర్ ప్రతినిధి వర్గానికి కుదిరిన ఒప్పందం మొత్తం ఈవిధంగా వున్నట్లు తెలుస్తున్నది:-

(1) కాశ్మీర్‌లో జోగ్రాఫరంకం పరిపాలనను, యువరాజా కరణ్‌సింగ్ హోదాకు నష్టంలేని విధంగా అంతిం పొందించాలి. యువరాజా కరణ్ ప్రస్తుతం రీజెంటుగా వుంటున్నారు. ఇక తయిన్నే కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు తమ రాష్ట్రానికి అధిపతిగా నియమించవలసిందని సూచిస్తుంది. ఆమోదనను రాష్ట్రపతి ఆమోదించి, తక్కిన రాష్ట్రాలకు గవర్నర్లను పేరిపట్టుగా, ఈయన్ను కాశ్మీర్ రాష్ట్రాధిపతిగా నియమిస్తారు. ఈ పదవి కాలం ఐదేండ్లు.

(2) తక్కిన అన్ని రాష్ట్రాలలాగానే కాశ్మీర్‌గూడా ఆర్థికంగా భారత దేశంలో విలీనం చేయబడుతుంది.

(3) భారతరాజ్యాంగంలో పేర్కొనబడివున్న పౌర హక్కులు, ఒక్క పరిహారం చెల్లించాలనే హక్కుమినహా అన్ని హక్కులు జమ్మూ కాశ్మీర్ సంస్థానంపట్ల గూడా అనువర్తింప చేయబడతవి.

(4) జమ్మూ కాశ్మీర్ సంస్థానం మీద సుప్రీంకోర్టు అధ్యర్యం చెల్లుబడి అవుతుంది.

(5) రాజ్యాంగంలో పేర్కొనబడిన పౌరసత్వం, దానికి సంబంధించిన ఇతర విషయాలు అన్నీ కాశ్మీర్‌లో గూడా చెల్లుబడి అవుతాయి.

డా॥ పాతూరి తిరుమలరావు

మద్రాసు, జూలై 22: డా॥ పాతూరి తిరుమలరావుగారు నిన్న మధ్యాహ్నం అమెరికానుంచి విమానంలో మద్రాసు తిరిగి వచ్చారు.

ధాన్యం విక్రయపు లైసెన్సుల పద్ధతి

కిద్వాయ్‌తో చర్చలు: రాజాజీ ప్రకటన

మద్రాసు, జూలై 23: ధాన్యం విక్రయదార్లకు లైసెన్సులు ఇచ్చేదీ, ఇవ్వనిదీ నిర్ణయించు కొనే స్వేచ్ఛ పూర్తిగా మద్రాసు ప్రభుత్వానికే కేంద్రప్రభుత్వంవారు వదిలేశారు" అని మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రం భారతప్రభుత్వ ఆహార మంత్రి రఫీఅహ్మద్ కిద్వాయి ప్రభృతులతో జరిపిన సంప్రతింపుల అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు. ఈ సమావేశం అసెంబ్లీ దగ్గరఉన్న మంత్రుల భవనంలో రెండుగంటలపాటు జరిగింది. రాష్ట్ర ఆహార వ్యవసాయ మంత్రులు ప్రభుత్వ కార్యదర్శులు ఇతర ఉద్యోగులూ హాజరైనారు.

సస్యాభివృద్ధి ప్రణాళికలు

సస్యాభివృద్ధి ప్రణాళికల గూర్చి, కేంద్రం ఇచ్చే సహాయాన్ని గూర్చి సమావేశంలో చర్చింపబడ్డది. ఫిరిలైజర్లకు 18 లక్షలు వంటనే రాష్ట్రానికి ఇవ్వాలని తీర్మానింపబడ్డది. ఈ రాష్ట్రానికి ఇవ్వవలసిన కోటి రూ. ల అప్పులో ఇది మిగిలిన బాకీ. నీటిపారుదల, చెక్కల మరమ్మత్తుకు ఇంకా ప్రణాళికలు రాష్ట్రం తయారుచెయ్యాలని కోరబడ్డది. సగరంలో వృథాగా సముద్రంలోకిపోతున్న 280 లక్షల గాలన్ల మురుగునీరు వినియోగాన్ని గూర్చి గూడా సభలో చర్చింపబడ్డది.

బంజరు భూముల సాగు

రాష్ట్రంలో బంజరు భూముల సాగును గూర్చి చర్చించారు. సాగుకు రాని భూమి రాష్ట్రంలో 80 లక్షల ఎకరాలు ఉన్నది. ఒకటి రెండుపాళ్లు సాగుచేసి వదిలిపెట్టిన భూమి 90లక్షల ఎకరాలు ఉన్నది. భూమి బంజరుపడి ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం కారణాలు కనుక్కుంటేతప్ప బంజరుగా ఉంచిన మూతెరవు దాన్ని అపరాధం చెయ్యరాదని సూచింపబడింది. తర్వాతి పరుగున అభివృద్ధిని గూర్చి చర్చించారు. 1952-53 లో సస్యాభివృద్ధి పథకంక్రింద అప్పులు విరివిగా రెండుకోట్లు రూ॥

ఉప్పకొద్ది ఆర్థికసంపదతోనే రాష్ట్రంలో క్రమబద్ధమైన పారిశ్రామికాభివృద్ధి

అసెంబ్లీలో పరిశ్రమల పద్దు ప్రతిపాదన: మంత్రి వివరణ

నూలు పంపిణీ స్కీముపట్ల అసంతృప్తి

మద్రాసు, జూలై 21. "మనకు ఉన్న ఆర్థిక సంపత్తి కొద్దియే అయినా, ఇతరమైన ప్రతిబంధకాలుఉన్నా సర్వతోముఖంగా క్రమమైన అభివృద్ధి ఉన్నదని గౌరవ సభ్యులు అంగీకరిస్తారని ఆశిస్తున్నాను. మన రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి ముడిపదార్థాల పరిశోధనకు ప్రభుత్వం తమ శాయశక్తులా. కృషి చేస్తుంది ఈ సందర్భంలో ప్రజల, పారిశ్రామికవేత్తల సహకారాన్ని ప్రభుత్వం అర్థిస్తోంది," అని మద్రాసు ప్రభుత్వ పరిశ్రమల మంత్రి డాక్టర్ ఉడిపి కృష్ణారావుగారు నేడు మద్రాసు అసెంబ్లీలో పరిశ్రమల పద్దుక్రింద సభవారు రూ. 2,03,46,800 మంజూరుచెయ్యాలని ప్రతిపాదిస్తూ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ యు. కృష్ణారావుగారు ఇట్లా చెప్పారు:

"ప్రభుత్వ పరిశ్రమలను బహుముఖాల ప్రోత్సహిస్తున్నవి. 1917 లో కాజీపేట్‌లో స్థాపించబడ్డ కాగితపాక్ ఇన్‌స్టిట్యూట్ అనే కళాశాల సబ్బులను తయారు చేస్తోంది. ఇది లాభసాటిగా పని చేస్తోంది. ఇక్కడ పని చేసిన వారు చాలా ఫ్యాక్టరీలను నడుపుతున్నారు. పార్కు లివర్ ఫ్యాక్టరీ లాభకరం, తృప్తికరంగా పని చేస్తోంది. హైడ్రోజనేషన్ ఫ్యాక్టరీ నిర్మాణం ఇంకా పూర్తికాలేదు."

రాజమండ్రి ఆంధ్ర పేపర్ మిల్సు అనేక రకాల కాగితాలను తయారు చేస్తోంది. ఇందులో రూ. 95,725/- విలువగల భాగాలు పునరుద్ధరింపబడినవి. కొత్త యంత్రాలు రూ. 1,51,700 లు పెట్టి వాణ్యాన్ని వృద్ధిచేసివి కొనబడినవి. మిల్లులు లాభసాటిగానే పని చేస్తున్నవి.

గూడూరు గవర్నమెంటు మట్టి పరిశ్రమ ఫ్యాక్టరీలో ఎలెక్ట్రికల్, వార్నిలెయిన్ ఇన్సులేటర్లు తయారు చేయబడ గలవు. ఇది లాభసాటిగానే పని చేస్తోంది. గవర్నమెంటు ఇండస్ట్రియల్ ఇంజనీరింగు వర్క్సు పాపు, లాభసాటిగా వ్యవహరిస్తోంది. కొత్తగా సిల్కు ఫ్యాక్టరీలో 244 కొత్త మరకర్రలు ఏర్పాటుకు ప్రభుత్వం చే మంజూరుచేయబడింది.

అనంతపురంలో ఆయిల్ టెక్నలాజికల్ ఇన్‌స్టిట్యూట్ చాలా ప్రయోజనకారిగా ఉంది. రూ. 10 లక్షలలో ఇది స్థాపించడానికి ఏప్రిల్ 1948 లో ప్రభుత్వం మంజూరు చేసింది. గత సెప్టెంబరునుంచీ ఇది పని చేస్తోంది. ఆయిల్ టెక్నాలజీలో విద్యార్థులకు ఇక్కడి డిప్లమా ఇవ్వడానికి శిక్షణ ఇస్తారు. నూనె గింజలలో పరిశోధనగూడా సాగింపబడుతుంది. ఇవ్వన్నీ వ్యాపారసంస్థలుగా నిర్వహింపబడుతున్నవి.

పరిశ్రమలకు సహాయం

